నవతెలంగాణ

డీఏ విధానాన్ని మార్చాలి

ప్రతిపాదనలు రూపొందించండి : సీఎం కేసీఆర్

- క్యాబినెట్లో చర్చించి.. ఆమోదిస్తామని వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రస్తుతం అనుసరిస్తున్న డీఏ విధానాన్ని మార్చాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారులను ఆదేశించారు. 'డీఏ ఎంతుండాలనే విషయంపై ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకుంటున్నది. దాన్నే రాష్ట్రాలు అనుసరిస్తున్నాయి. కేంద్రం అంచనాలను రూపొందించి, నిర్ణయం తీసుకునే క్రమంలో జాప్యం జరుగుతున్నది. ప్రస్తుతం మూడు డీఏలు చెల్లించాల్సి ఉంది. ఇందులో రెండింటికి సంబంధించి కేంద్రం తన నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది. అక్కడ జరిగే జాప్యం వల్ల రాష్ట్రాలు కూడా డీఏ చెల్లింపులో ఆలస్యం చేయాల్సి వస్తున్నది. ఫలితంగా బకాయిలు పేరుకుపోతున్నాయి. ఉద్యోగులకు సకాలంలో డీఏ అందటం లేదు. ఈ పరిస్థితి మారాలి. ప్రతీ ఆర్నెల్లకోసారి గడువు తేదీ రాగానే రాష్ట్రంలో చెల్లించాల్సిన డీఏను నిర్ణయించాలి. కేంద్ర ప్రభుత్వ అంచనాలు అందిన తర్వాత అవసరమైతే దాన్ని సవరించాలి. ఉదాహరణకు రాష్ట్రం 3 శాతం డీఏను ప్రకటించి అమలు చేయాలనుకున్నప్పుడు... కేంద్రం 3.5 శాతం అని ప్రకటిస్తే మిగిలిన 0.5 శాతాన్ని చెల్లించాలి. ఒకవేళ కేంద్రం 2.5 శాతంగా నిర్ణయిస్తే రాష్ట్రం 0.5 శాతం మేర తగ్గించి చెల్లించాలి. ఈ విషయంపై అధికారులు వెంటనే ప్రతిపాదనలు రూపొందించాలి. అందుకనుగుణంగా క్యాబినెట్లో చర్చించి విధాన నిర్ణయాన్ని ప్రకటిస్తాం...' అని సీఎం వెల్లడించారు. త్వరలోనే ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశమై అన్ని అంశాలను చర్చించి, పరిష్కరిస్తామని శుక్రవారం ఆయన ప్రకటించారు.

కె నాగేశ్వర్‌ను గెలిపించండి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మాట్లాడుతున్న చాడ

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభ పరిష్కారానికి ఏకైక మార్గం కమ్యూనిజమేననీ, పాలకపర్గాల భ్రమలకు లోనుకాకుండా ప్రజా సమస్యలపై గొంతెత్తి ప్రశ్నించే నాయకులకు ఓటేయాలని సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, చాడ వెంకట్ రెడ్డి, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కృష్ణారెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గంలో వామపక్షాలు బలపరిచిన ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ గెలుపు కోసం శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో వామపక్షాల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిరుద్యోగం, అధిక ధరలు, కరోనా, ఆర్థిక సంక్షోభం లాంటి వాటిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించి సమస్యలు పరిష్కారం చేయగల నాయకుడు స్వతంత్ర అభ్యర్థి కె.నాగేశ్వర్‌ను ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని కోరారు. కమ్యూనిజానికి కాలం చెల్లిందనే ప్రచారాన్ని పాలకవర్గాలు ముమ్మరంగా చేస్తున్నాయనీ, కానీ వామపక్షాలు అధికారంలో ఉన్న కేరళలో కోవిడ్ నియంత్రణకు విజయవంతంగా పనిచేయడం ఈ సందర్భంగా గుర్తుచేశారు. కోవిడ్ పుట్టిన చైనా దేశంలో ప్రజా రంగాలన్ని పని చేస్తుంటే.. మన దేశంలో ఇంకా కరోనా కట్టడిలో బీజేపీ పరిపాలన పూర్తిగా వైఫల్యమైందని విమర్శించారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసిన కేంద్రం హిందూ ఎజెండాను నెత్తిన ఎత్తుకొని కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు, తలాక్ బిల్లు, రామజన్మభూమి, పౌరసత్వ బిల్లు, వంటి వాటిని ముందుకు తెచ్చి దేశ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విమానయానం, బొగ్గు, ఎల్ఐసీ, బ్యాంకింగ్ వంటి ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ వారికి అప్పనంగా అమ్ముతున్నారని మండిపడ్డారు. 12 ఏండ్లు ఎమ్మెల్సీగా పని చేసి అనేక సమస్యల పరిష్కారం కోసం గొంతెత్తిన మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వర్ ఏనాడు తాయిలాలకు లొంగలేదని గుర్తుచేశారు. నవంబర్ 6 వరకు పట్టభద్రుల ఓట్ల నమోదుకు అవకాశం ఉందనీ, పట్టభద్రులైన మేధావులు ఉద్యోగస్తులు, విద్యార్థులు, మహిళలు ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి వెంకట్, రాష్ట్ర కమిటీ సభ్యులు కిల్లె గోపాల్, ఆర్.వెంకట్రాములు, జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, వర్ధన్ పర్వతాలు, వెంకటస్వామి, సీపీఐ జిల్లా కార్యదర్శి బాల నరసింహ, సోషల్ మీడియా ఇంచార్జి జగదీష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బోగస్ ఓట్ల నమోదును తిరస్కరించాలి

- సీఈవోకు తమ్మినేని లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బోగస్ ఓట్ల నమోదును తిరస్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) శశాంకగోయల్‌కు ఆయన శుక్రవారం లేఖ రాశారు. ధ్రువపత్రాలను ఫొటోకాపీ తీసి పట్టభద్రులు ఓట్లు నమోదు చేసుకుంటున్నారని వివరించారు. సొంత సంతకంతోపాటు గెజిటెడ్ అధికారి సంతకంతో ధ్రువపత్రాలను జతపరిచి ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేయొచ్చని తెలిపారు. కానీ ఆన్‌లైన్‌లో ధ్రువపత్రాలు పొందుపరిచేటపుడు దుర్వినియోగం చేసేందుకు అవకాశముందని పేర్కొన్నారు. ఒరిజినల్ ధ్రువపత్రాలు పొందుపర్చాల్సిన అవసరం లేనందున బోగస్ ఓట్ల నమోదుకు ఆస్కారముంటుందని సూచించారు. ఒరిజినల్ ధ్రువపత్రాలు పొందుపరచని ఓట్ల నమోదును తిరస్కరించాలని కోరారు.

అధ్యాపకులను నియమించాలి: ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

కళాశాలలు, పాఠశాలల్లో తాత్కాలిక అధ్యాపకులు, ఉపాధ్యాయులను నియమించాలని శాసనమండలి సభ్యుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబరు నుంచి ఆన్‌లైన్ క్లాసులు ప్రారంభమైన నేపథ్యంలో... వీరి నియామకాలు తప్పనిసరి అని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రస్తుతం ఆన్‌లైన్ పాఠాల్లో ఎలాంటి సందేహాలు తలెత్తినా రెగ్యులర్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు నివృత్తి చేస్తున్నారని తెలిపారు.

SoftSol India Limited
Regd. Off: Plot No. 4, Software units layout, Cyberabad, Hyderabad – 500 081
Ph. No. 040- 42568500, Fax: 040- 42568600
Email: cs@softsol.com, Website: www.softsolindia.com

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క వర్తించు రెగ్యులేషన్‌ను అనుసరించి, ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ప్రధానంగా 30.09.2020తో ముగిసిన రెండవ త్రైమాసికం & అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఫలితాలను పరిగణించుటకు మరియు ఆమోదించుటకు, 30వ ఏజిఎం తేదీ& నోటీస్, బుక్ క్లోజర్స్, అనుబంధాలతో డైరెక్టర్ల రిపోర్టు మరియు ఇతర చట్టబద్దమైన అపరేషనల్ విషయాలకు సంబంధించి కంపెనీ యొక్క రిజిష్టర్డ ఆఫీసు వద్ద **మంగళవారం, 3 నవంబర్, 2020**న కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల 160వ సమావేశం నిర్వహించబడును.

నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.softsolindia.com పై మరియు బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్- www.bseindia.com పై కూడా అందుబాటులో ఉంటుంది.

సాఫ్ట్‌సోల్ ఇండియా లిమిటెడ్ తరపున
సం/-
భాస్కర్ రావు మాదాల (డిఐఎన్: 00474589)
పూర్తికాలపు డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 23-10-2020

దుబ్బాకలో ప్రచార హోరు

నవతెలంగాణ-మిరుదొడ్డి / తొగుట / రాయపోల్

దుబ్బాకలో ఉప ఎన్నికల ప్రచారం జోరందుకుంది. అధికారపార్టీ, ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకుంటూ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి, తొగుట మండలాల్లో మంత్రి హరీశ్‌రావు ప్రచారం నిర్వహించారు. మిరుదొడ్డి, తొగుటలో వివిధ పార్టీలకు చెందిన పలువురు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. బీజేపీ గెలిస్తే బాయికాడ మీటర్లు... కాంగ్రెస్ గెలిస్తే కరెంటు కష్టాలు మొదలవుతాయన్నారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో ఆ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కరోనా మందును ఉచితంగా పంపిణీ చేస్తామని బీజేపీ నేతలు చెప్పడం సిగ్గుచేటు అన్నారు.

మరి తెలంగాణలో ఎలా పంపిణీ చేస్తామని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందన్నారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధిలో తాను భాగస్వామినై సిద్ధిపేట తరహాలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సోలిపేట రామలింగారెడ్డి ఆశయసాధనకు సుజాతను ఆశీర్వదించి ఎన్నికల్లో గెలిపించాలన్నారు. ఆయన వెంట ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్, ఎంపీటీసీ, గ్రామాల సర్పంచ్‌లు ఉన్నారు. అనాజిపూర్‌లో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

అభివృద్ధికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ : అభ్యర్థి భార్య అర్పిత

నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌కు ఓటువేసి గెలుపించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సతీమణి అర్పితా అన్నారు. తొగుట మండల కేంద్రంలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

అభివృద్ధిలో దుబ్బాక వెనుకబడిపోయింది : మాజీ మంత్రి బాబుమోహన్

దుబ్బాక పట్టణంలో చేపట్టిన బీజేపీ ప్రచార కార్యక్రమానికి మాజీ మంత్రి బాబుమోహన్ హాజరై మాట్లాడారు. బస్టాండ్‌ను చూస్తే అభివృద్ధిలో దుబ్బాక ఎంత వెనుకబడి ఉందో అర్థమవుతుందని అన్నారు. సిద్దిపేట, దుబ్బాక తనకు రెండు కండ్లని హరీశ్‌రావు చెబుతున్నాడని.. అలాగయితే సిద్దిపేట మాదిరిగా దుబ్బాకలో ఎందుకు అభివృద్ధి జరగలేదని ప్రశ్నించారు. అభ్యర్థి రఘునందన్‌రావు మాట్లాడుతూ.. అభివృద్ధి పథకాల్లో సగానికి సగం నిధులు కేంద్రమే ఇస్తున్నదన్నారు.

ZENOTECH LABORATORIES LIMITED
(CIN- L27100TG1989PLC010122)
Regd. Office: Survey No.250-252, Turkapally Village, Shameerpet Mandal, Hyderabad – 500 078, Telangana State
Ph. No. +91 9032044584/585;
Email: info@zenotech.co.in; www.zenotechlab.com

నోటీసు

నోటీసు ఇవ్వడమేమనగా రెగ్యులేషన్ 29 (1) (ఎ) ప్రకారం యొక్క రెగ్యులేషన్ 47 తో చదవండి సెబీ (లిస్టింగ్ అబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) నిబంధనలు, 2015, సెప్టెంబరు 30, 2020. ముగిసిన అర్ధ సంవత్సరం మరియు త్రైమాసికంలో ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు పరిగణించండి మరియు ఆమోదించండి, ఇంటర్-అలియా జెనోటెక్ లాబొరేటరీస్ లిమిటెడ్ కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల యొక్క సమావేశం అక్టోబర్ 31, 2020 న జరుగుతుంది

పైన తెలిపిన నోటీసు కంపెనీ వెబ్‌సైట్‌లో www.zenotechlab.com మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్, బిఎస్ఇ www.bseindia.com కూడా అందుబాటులో ఉంటుంది.

For Zenotech Laboratories Limited
సం/-
అబ్దుల్ గఫూర్ మహ్మద్
కంపెనీ కార్యదర్శి మరియు సమ్మతి అధికారి

తేదీ: అక్టోబర్ 23, 2020
స్థలం: హైదరాబాద్

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
Bank of Maharashtra
భారత ప్రభుత్వ సంస్థ

జోనల్ ఆఫీసు : ఇ.నెం.4-3-448 నుండి 460 & 465 నుండి 468, 1వ అంతస్తు, నవాబ్ పటౌడి మెన్షన్, గోపాల్ బాగ్, బ్యాంక్ స్ట్రీట్ దగ్గర, కోఠి, హైదరాబాద్

అనుబంధం 4-ఎ-సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద నోటీసు

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్), రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు ప్రొవిజన్‌తో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజలకొరకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు తోడురాదు(లకు) తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్/ఆస్తులు పెట్టినవ/ఛార్జ్‌దేని దిగువ వివరించిన స్థిరాస్తిని **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** (సెక్యూర్డ్ క్రెడిటర్) యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/ భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడినది, వాటిని **శ్రీ పాటి శివనారాయణ మూర్తి (రుణగ్రహీత) మరియు పాటి రాంప్రసాద్ (సహ-రుణగ్రహీత)** సుండి **(రుణ ఖాతా నెం.60305516976, 60305029620 & 60305035022)** సెక్యూర్డ్ క్రెడిటర్, **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** వారికి బకీపడిన **రూ.1,12,13,089/- (రూపాయలు ఒకటోటి పన్నెండు లక్షల పదమూడు వేల ఎనభై తొమ్మిది మాత్రమే)** ప్లస్ వర్తించు వడ్డీ రేట్ల ప్రకారం దానిపై వడ్డీని రికవరీ కొరకు **"యథా ఎలా ఉన్నది మరియు "అక్కడ ఎలాగో"** ప్రాతిపదికన **25.11.2020**న విక్రయించబడును.

రిజర్వు ధర: రూ.1,25,38,000/- | ధరావత్తు: రూ.12,53,800/-

ఆస్తి యొక్క వివరణ: ఛార్‌కమాన్ కాలనీ, ఫతేనగర్ గ్రామం, కూకట్‌పల్లి నర్సింగ్, జేకాన్‌పింసి లిమిట్స్ పరిధి, హైదరాబాద్ వద్దగల 150.22 లేదా 125.60చ.మీ.ల బిల్ట్‌అప్ ఇంటి నెం.74/సొసైటీ (రూఫ్‌కి) (ఎంసిజి నెం.12-10-262) మొత్తం.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు, దయచేసి **కాకినాడ బ్రాంచ్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర**, సెక్యూర్డ్ క్రెడిటర్స్ వెబ్‌సైట్ అనగా www.bankofmaharashtra.in లో కల్పించిన లింక్‌ను పరిశీలించండి మరియు e vikray సైట్ పై కూడా లభించును.

తేదీ: 22-10-2020
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
& అసిస్టెంట్ జనరల్ మేనేజర్
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

1603 మంది జర్నలిస్టులకు రూ. 3.12 కోట్ల కోవిడ్ సాయం

అల్లం నారాయణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కరోనా బారినపడ్డ జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా నిలిచిందని రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన రూ. 34 కోట్ల నిధులపై వచ్చిన వడ్డీతో కరోనా బారినపడ్డ జర్నలిస్టులను ఆదుకున్నామని చెప్పారు. దాదాపు 1603 మంది జర్నలిస్టులకు కరోనా పాజిటివ్ నిర్ధారణ కాగా, వారికి రూ. 3.12 కోట్ల ఆర్థిక సాయం అందించామన్నారు. శుక్రవారం మాసబ్ ట్యాంక్ లోని సమాచార భవన్లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కరోనా విజంభించిన నేపథ్యంలో డాక్టర్లు, మున్సిపల్ సిబ్బంది, పోలీసులతో పాటు జర్నలిస్టులు కూడా వైరస్ బారిన పడ్డారని చెప్పారు. ఫ్రంట్ లైన్ వారియర్లుగా ఉన్న జర్నలిస్టులకు వార్తా సేకరణలో భాగంగా పలువురు జర్నలిస్టులకు కరోనా సోకిందనీ, వీరిని ఆదుకోవడానికి దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుందని తెలిపారు. మీడియా అకాడమి ద్వారా కరోనా పాజిటీవ్ వచ్చిన 1517 మంది జర్నలిస్టులకు ఒక్కొక్కరికి 20 వేల చొప్పున, 3 కోట్ల 3 లక్షల 40 వేలు, దీనితోపాటు ప్రైమరీ కాంటాక్ట్ చేత హోంక్వారంటైన్లో ఉన్న 86 మంది జర్నలిస్టులకు 10 వేల చొప్పున, 8 లక్షల 60 వేలు ఆర్థిక సహాయం అందించామన్నారు. అకాడమి చరిత్రలో కరోనా బారిన పడిన జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందించడమనేది ఒక మైలు రాయి అని అన్నారు. కరోనా సోకిన జర్నలిస్టులు తమ అక్రిడిటేషన్, గుర్తింపు కార్డు, పాజిటీవ్ వచ్చిన ధ్రువీకరణ పత్రం బ్యాంకు వివరాలను మీడియా అకాడమీ కార్యాలయానికి పంపిన వెంటనే స్పందించి ఆయా జర్నలిస్టుల ఖాతాలో డబ్బులు జమ చేశామని ఆయన వివరించారు. విలేకర్లతో మీడియా అకాడమీ కార్యదర్శి డిఎస్ జగన్, మేనేజర్ లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంటకు నిప్పుపెట్టిన రైతులు

సన్నరకం వడ్లు పండక ఒకరు.. తెగుళ్లతో మరొకరు

- ఆత్మహత్యలే శరణ్యమంటున్న రైతులు

నవతెలంగాణ-తంగళ్ళపల్లి/దోమకొండ

రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు చెప్పినట్టు సన్నరకం వడ్లు సాగుచేసినా.. గింజలు రాకపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తూ తన రెండు ఎకరాల పంటకు ఓ రైతు నిప్పుపెట్టాడు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దేవరాజు తనకున్న రెండెకరాల వ్యవసాయ భూమిని సాగుచేసుకుంటూ తల్లి, భార్య, ఇద్దరు పిల్లలను పోషించుకుంటున్నాడు. ఈ సారి వానాకాలంలో తెలంగాణ సోనా రకం పంటనే వేయాలని వ్యవసాయ శాఖ అధికారులు చెప్పడంతో తన రెండెకరాల్లో సన్నరకం వడ్లు చల్లాడు. తెగుళ్లు రావడంతో దాదాపు రూ. 85 వేలు అప్పు చేసి ఆరు సార్లు వివిధ రకాల పురుగు మందులను పిచికారి చేశాడు. పంటకు రోగం తగలడం, పురుగు పట్టడం వంటివి జరుగుతుండడంతో వ్యవసాయ శాఖ అధికారులకు చెప్పినా.. పట్టించుకోలేదు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి రాక పూర్తిగా నష్టపోయామని వాపోయాడు. గతంలో దొడ్డు రకం వరి పండిస్తే రెండు ఎకరాల్లో దాదాపు రూ. 1.50-2 లక్షల వరకు వచ్చేదనీ, ఇప్పుడు పూర్తిగా నష్టపోయాననీ తన గోడు వెళ్లబోసుకున్నాడు. పంట కోసం చేసిన అప్పులు ఇప్పుడు ఎలా తీర్చేదని వాపోయాడు. ఇలాంటి పరిస్థితుల్లో తన కుటుంబానికి ఆత్మహత్యే శరణ్యమని పురుగుమందు డబ్బాలు పట్టుకుని గోడు వెళ్లబోసుకున్నాడు. ఇకనైనా అధికారులు ఆదుకోవాలని కోరుతున్నాడు.

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన మన్నె సాయిరెడ్డి రెండెకరాలలో సన్న వరి పంటను సాగు చేశాడు. ఇటీవల కురిసిన వర్షాలకు చాలా వరకు పంట నేలకొరిగింది. దానికి తోడు దోమపోటు రోగం రావడంతో రెండు మూడు సార్లు పురుగు మందులనూ పిచికారి చేశాడు. అయినా పోకపోడవంతో ఆ రైతుకు ఏమి చేయాలో తెలియలేదు. కనీసం తన పంటకు వచ్చిన దోమపోటు పక్కవారి పంటకు సోకకుండా ఉండేందుకు ఎకరం పంటకు నిప్పంటించాడు. పంట వేయడానికి సుమారు రూ. 35 వేలు ఖర్చయ్యిందనీ, మందులకు మరో రూ. 10 వేలు ఖర్చు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

26న దసరా సెలవు

- సర్కారు ఉత్తర్వులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దసరా పండగ సెలవును ఈనెల 25 నుంచి ఈనెల 26కు రాష్ట్ర ప్రభుత్వం మార్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులు (జీవో నెంబర్ 1609) జారీ చేశారు. విజయ దశమి పండగ ఈనెల 25న జరగనున్న విషయం తెలిసిందే. ఈనెల 25నే దసరా సెలవు అని ప్రభుత్వం ప్రకటించింది. ఈనెల 26న దసరా పండగ జరపాలని పలువురు పంచాంగ కర్తలు ప్రకటించారు. దీంతో ఈనెల 26న సెలవు ప్రకటించాలని పలు ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఈ నేపథ్యంలో దసరా సెలవును ఆదివారం నుంచి సోమవారానికి మార్చామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం సోమవారం ఐచ్చిక సెలవుగా ప్రకటించింది. కాగా రాష్ట్ర ప్రభుత్వం సోమవారం సాధారణ సెలవుగా ప్రకటించడం గమనార్హం.

మక్కలను ప్రభుత్వమే కొనాలి

సన్న ధాన్యానికి మద్దతు ధర పెంచాలి :

జక్కలి ఐలయ్యయాదవ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మక్కలను మద్దతు ధరకే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలనీ, సన్న వరి ధాన్యానికి మద్దతు ధర పెంచి రైతులను ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు రెండు లక్షల ఎకరాలలో మొక్కజొన్న పంటను సాగు చేశారనీ, కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టి కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పెట్టడం తగదని సూచించారు. మక్కల కొనుగోలు కేంద్రాలేకపోవడంతో తొమ్మిది వందల రూపాయలకే దళారులు కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని వాపోయారు. కేంద్రం ప్రకటించిన రూ.1850కి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రెండు వందల రూపాయలు కలిపి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సన్న రకం ధాన్యం రూ.2500 చొప్పున కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కామారెడ్డి, జగిత్యాలలో ఆందోళన చేసిన రైతులను అరెస్టు చేయడాన్ని ఖండించారు.

వరద బాధితులకు అండ

హైదరాబాద్ : భారీ వర్షాలకు సర్వం కోల్పోయిన హైదరాబాద్ వరద బాధితులకు పలువురు దాతలు అండగా నిలుస్తున్నారు. ఇప్పటికే కోవిడ్ వైరస్‌తో ఇబ్బందులు పడుతున్న సమయంలో అల్పపీడనంతో అవస్థలబారిన పడ్డ బాధితులకు లతా బుచ్చి రెడ్డి,యం యన్ ఉడాన్ సంస్థ, బంజారా మహిళా యన్ జీ వో డా.ఆనంద్ సం యుక్తంగా ముందుకు వచ్చింది. వరద ప్రభావితమైన మీర్ పేట్ ప్రాంతంలో పేద ప్రజలకు కూరగాయలు,బియ్యం తదితర నిత్యావసర వస్తువులను అందజేశారు.చిన్నారుల కోసం ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. డా.ఆనంద్,శ్రీను రమావత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

2 నుంచి వాతావరణ మార్పులపై గీతంలో అధ్యాపక వికాస కార్యక్రమం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో వచ్చేనెల 2 నుంచి 6 వరకు వాతావరణ మార్పులు సానుకూల నిర్మాణ విజ్ఞానం అనే అంశంపై అధ్యాపక వికాస కార్యక్రమం జరగనుంది. ఈ మేరకు డైరెక్టర్ సునీల్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) శిక్షణ, అభ్యాస మండలి (ఏటీఏఎల్) సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. పాల్గొనే వారికి ఎలాంటి రుసుం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో 80 శాతం, 60 శాతం మార్కులు సాధించిన వారికి ఏఐసీటీఈ, ఏఐఏఎల్ అకాడమి నుంచి ఈ సర్టిఫికెట్ లభిస్తాయని పేర్కొన్నారు.

MOLD-TEK TECHNOLOGIES LIMITED
CIN: L25200TG1985PLC005631
Registered Office: Plot No. 700, Door No. 8-2-293/82/A/700, Road No. 36, Jubilee Hills, Hyderabad - 500 033, Telangana.

30 సెప్టెంబర్, 2020తో ముగిసిన త్రైమాసికం & అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(ఇపిఎస్ కొరకు రూ.లక్షల్లో మినహా)

వివరాలు	స్టాండ్‌అలోన్				కన్సాలిడేటెడ్			
	ముగిసిన త్రైమాసికం		ముగిసిన అర్ధ సంవత్సరం		ముగిసిన త్రైమాసికం		ముగిసిన అర్ధ సంవత్సరం	
	30/09/2020	30/06/2020	30/09/2019	30/09/2020	30/09/2019	30/09/2020	30/06/2020	30/09/2019	30/09/2020	30/09/2019
అపరేషన్‌ల నుండి పూర్తి ఆదాయం	2150.09	1926.53	2375.25	4076.62	4742.57	2341.72	2131.63	2607.87	4473.35	5248.84
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	430.63	274.55	333.47	705.18	786.20	435.14	278.08	339.68	713.22	798.57
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటం తరువాత)	430.63	274.55	333.47	705.18	786.20	435.14	278.08	339.68	713.22	798.57
పన్ను తరువాత ముందు కాలవ్యవధికి నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటం తరువాత)	320.93	202.45	270.91	523.38	592.14	325.15	205.88	276.90	531.03	603.56
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం